వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 83 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2024 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|



## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి









# సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు

- తెలంగాణ దర్పం, పోరాట స్ఫూర్తి, ఆత్మవిశ్వాసాలకు ప్రతీకగా తెలంగాణ తల్లి
- మన కన్నతల్లుల్ని చూసుకున్నంత సంతోషకరంగా కొత్త రూపం
- డిసెంబర్ 9న లక్షలాది మంది సమక్షంలో వైభవోపేతంగా విగ్రహావిష్కరణ



తెలంగాణ దర్పం, పోరాట స్ఫూర్తి ఉట్టిపడేలా, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలిపారు. దొరతనానికి ప్రతీకగా కాకుండా ప్రజలు తమ కన్నతల్లిని చూసుకున్నంత సంతోషకరంగా తెలంగాణ తల్లి రూపం ఉంటుందని స్పష్టం చేశారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ప్రధాన ద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ముఖ్యమంత్రి గారు భూమిపూజ చేశారు.

మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది సమక్షంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వైభవోపేతంగా జరుపుతామని ప్రకటించారు.సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ ఉండదని తెలంగాణ ఉద్యమం నిరూపించిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ఆవరణలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని దశాబ్ది వేడుకల సందర్భంలోనే తాను ప్రకటించిన విగ్రహ నమూనా రూపొందించే బాధ్యతను జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి అప్పగించామన్నారు.

సచివాలయం లోపల తెలంగాణ తల్లి, మరోవైపు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం, దానికి ఎదురుగా పీవీ నర్సింహారావు, గార్ల విగ్రహాలు, జైపాల్ రెడ్డి గారి స్మారకం, ఇటువైపు కాకా వెంకటస్వామి తదితర మహానుభావుల విగ్రహాలు, అమరవీరుల స్మారకచిహ్నాం సచివాలయానికి మధ్య దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీ గారి విగ్రహం శోభాయమానంగా ఉంటుందని, మేధావుల ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గడిచిన పదేండ్లలో తెలంగాణ తల్లిని తెరమరుగు చేసిన గత పాలకులు సచివాలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో తమ విగ్రహం పెట్టుకోడానికి ప్రయత్నించారని, అయితే ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో వచ్చిన ప్రజా ప్రభుత్వం ఆ ప్రయత్నాలను అడ్డుకొని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లిని సచివాలయంలో ప్రతిష్టిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ అవకాశం దక్కడం తన అదృష్టమన్నారు.

బుధవారం తప్పితే దసరా వరకు మంచి రోజులు లేవని వేద పండితులు చెప్పడంతో హుటాహుటిన భూమిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు కేరళ వెళ్లడం, మిగతా మంత్రులు ముందే నిర్దేశించిన కార్యక్రమాల్లో ఉండటం వల్ల హాజరుకాలేక పోయారని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి
Retrd.JUDGE
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న

ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక

తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

+91 9381910611 , 7989289492



www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక





హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 83 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2024 | వెల : రూ 10/-


## హైడ్రా కోరలు మరింత పదను



- మరిన్న అధికారాల అప్పగింత దిశగా ప్రభుత్వం
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎస్ శాంతి కుమారి

**హైదరాబాద్,**

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైడ్రాకు అప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు సిఎస్ శాంతికుమారి తెలిపారు. చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ

-మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం



- కలెక్టర్లతో తెలంగాణ కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ పార్థసారథి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ జాబితా, పోలింగ్ బూత్?ల ఏర్పాటుతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. రానున్న నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేసేందుకు అందరూ సమాయత్తం కావాలని ఈ సందర్భంగా

-మిగతా 2 లో



# హైడ్రా పేరుతో అవినీతి చేస్తే ఖబర్దార్


### డబ్బులు వసూలు చేస్తే తాట తీస్తామని సిఎం హెచ్చరిక

- విజిలెన్స్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు
- అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా నజర్

**హైదరాబాద్,**

హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ,

-మిగతా 2 లో






## తండ్రి కేసీఆర్‌ను కలిసిన కవిత

### గుండెలకు హత్తుకున్న కెసిఆర్
### ఇద్దరిలోనూ భావోద్వేగ క్షణాలు

**గజ్వేల్,**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమెఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం

-మిగతా 2 లో



## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

- త్వరలోనే వివరాలు బయట పెడతాం
- మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

**హైదరాబాద్,**

ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు

-మిగతా 2 లో



## సీఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

- కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం
- సీఎం స్థాయి వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- ఓటుకునోటు కేసు సందర్భంగా ధర్మాసనం ఆగ్రహం

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన


-మిగతా 2 లో

# పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

- సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- దళిత గిరిజన జీవితాల్లో మార్పు వచ్చేలా చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,**

ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు–



-మిగతా 2 లో



## పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

### -ఎంపి ఈటెల రాజేందర్ హచ్చరిక

**హైదరాబాద్,**

పేదల ఇండ్ల జోలికి వస్తే సహించేది లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి బోయిన్ చెరువును(ఃనీఎతిని జూనీనిట) ఎంపీ ఈటల రాజేందర్, డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌లు సందర్శించారు. గత 40 సంవత్సరాలకు పైబడి ఇక్కడ కూలి పని చేసుకుంటు జీవిస్తున్నామని స్థానికులు ఆయనకు వివరిం చారు. అప్పటి నుంచి మున్సిపల్ ట్యాక్స్

-మిగతా 2 లో

## సీఎం సోదరుడికి హైడ్రా నోటీసులు



- రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం
- ఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు
- దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత

**హైదరాబాద్,**

చెరువుల కబ్జాలపై రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు అందజేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 5 చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. 5 చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేసింది. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ,కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు 77 నోటీసులు అందజేసింది.

-మిగతా 2 లో

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

కలెక్టర్లను కమిషనర్ ఆదేశించారు. కాగా, మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. మొదట సర్పంచ్, తర్వాత జెడ్పీ, ఎంపీటీసీ ఆ తర్వాత మునిసిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 6వ తేదీన ఎన్నికల షెడ్యూల్ డ్రాఫ్ట్ నోటిఫికేషన్, 21వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్?ను ఎన్నికల సంఘం ప్రకటించనుంది. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు.. 650 ఓట్లు దాటితే అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఈసీ డిసైడ్ అయ్యింది. లోకల్ బాడీ ఎన్నికలకు ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టడంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఎన్నికలకు సిద్ధం అవుతున్నాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లు దక్కించుకోవాలని వ్యూహాలు మొదలుపెట్టగా.. బీఆర్ఎస్, బీజేపీ లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రణాళికలు రచిస్తున్నాయి.

## తండ్రి కెసిఆర్‌ను కలిసిన కవిత

(మొదటి తరువాయి)

చేశారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయంపాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్శలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

## సీఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

(మొదటి తరువాయి)

వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బైఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురితమయ్యాయని, పోలీసులు ఏదైనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది.

## పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్

(మొదటి తరువాయి)

రసీదులు, విద్యుత్ బిల్లుల రసీదులు ఆయనకు చూపించారు. ప్రస్తుతం రెవెన్యూ విభాగం అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధి అంటూ నోటీసులు ఇస్తున్నారని ఎంపీతో స్థానికులు వాపోయారు. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ.. కూలి పని చేసుకొని జీవించే నిరుపేదలు 1980 నుంచి ఇండ్లు కట్టుకొని నివాసముంటున్న వారికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడం శోచనీయం అన్నారు. ఇక్కడి పేదలు ఇండ్లు కట్టుకున్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. పేదల ఇండ్లకు హైడ్రా(ఊఎటతీజీ) పేరుతో ఆటంకం కల్పిస్తామంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

## సీఎం సోదరుడికి హైడ్రా నోటీసులు

(మొదటి తరువాయి)

పలు ఇళ్లకు నోటీసులను సైతం శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది అంటించారు. నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. దుర్గం చెరువులో ఒక్కరోజే నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు రేవంత్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు జారీ చేయడం జరిగింది. యజమానులు కూల్చుకుంటే ఓకే.. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత పెద్దగా బయటకు వచ్చింది లేదు. కార్యాలయంలోనే ఉంటూ అధికారులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా వార్తలొచ్చాయి. అందరూ అనుకున్నట్టే జరిగింది. మరో బాంబ్ పేల్చేందుకు కాస్త సమయం తీసుకుంటున్నారని అంతా భావించారు. చివరకు అదే జరిగింది. మొత్తానికి హైడ్రా పెద్ద బాంబే పేల్చింది. చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా 'మీరు కూల్చేస్తారా? లేదంటే మమ్మల్ని కూల్చేయమంటారా?' అంటూ అల్టిమేటమ్ జారీ చేశారు. చెరువుల కబ్జాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలకు ఏమాత్రం వెనుకాడటం లేదు. స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటున్న ఇంటికి నోటీసులను అంటించి షాక్ ఇచ్చారు. తప్పు చేస్తే సోదరుడైనా వదిలేది లేదని రేవంత్ తేల్చి చెప్పారు. మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి ఉంటున్న అ÷-దదె ఇల్లు, కార్యాలయం దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు.

# హైడ్రా కోరలు మరింత పదను

(మొదటి తరువాయి)

ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా, ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారులను, సిబ్బందిని అప్పగించేందుకు చేపట్టాల్సిన్న చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంటలిజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అడ్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు. హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టీ.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ కాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణ లను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరితగతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిలా కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొత్రు, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి లు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతో అవినీతి చేస్తే ఖబర్దార్

(మొదటి తరువాయి)

మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు. ఇదిలావుంటే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో గజ గజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాటైన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రెటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో ొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్‌లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్ట్రక్షన్స్‌కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావడంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదలైంది.

### ఫోర్త్ సిటీ పేరుతో
# ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

(మొదటి తరువాయి)

సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు. బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హోటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. మీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలంటించారు. ప్రతిపక్షాలను టార్గె÷ట్ చేయడం మంచిదికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు. కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి భూమిపూజ చేస్తే మంత్రులు కూడా లేరన్నారు.

# పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు

(మొదటి తరువాయి)

ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ఎ÷-లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ఎ÷-లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజైన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ఎ÷-లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా గిడుగు రామ్మూర్తి, ధ్యాన్చంద్ జయంతి వేడుకలు



**ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి /జఫర్గడ్ :**
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఒకేరోజు రెండు ప్రత్యేక రోజులను నిర్వహించడం జరిగింది. గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా జరుపుకునే వ్యవహారిక భాషా దినోత్సవం, భారతదేశ హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతి పురస్కరించుకొని జరిపే జాతీయ క్రీడ దినోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా డి. శ్రీకాంత్ పాల్గొని భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,కవితా రచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందించారు. అలాగే క్రీడా దినోత్సవాన్ని ఎంతో ఆకర్షణీయంగా అలంకరించి క్రీడాస్ఫూర్తి చాటే విధంగా జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుల చిత్రపటాలతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్ , పాఠశాల పీఈటీలు రాజు ,శ్రీనాధులు పాల్గొన్నారు. విద్యార్థులకు అటు భాష దినోత్సవం, క్రీడా దినోత్సవం ఒకే రోజు నిర్వహించడం ఎంత ఉత్సాహాన్ని స్ఫూర్తిని కలిగించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్ కుమార్,మూర్తి,గణేష్ కందగట్ల, మనోజ్ తోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## మృతుడు సయ్యద్ యూసఫ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**-ఐదు వేల రూ,, లు అందచేసిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి**



**ప్రజాస్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో బీఆరెస్ పార్టీ కార్యకర్త సయ్యద్ చాంద్ పాషా తండ్రి సయ్యద్ యూసఫ్ అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబానికి బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు చుంచు మల్లయ్య, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం,బిఆరెస్ మండల కార్యదర్శి సోలిపురం రామ్ రెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు,బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి,ఎలిమినేటి గోపాల్, చుంచు సుభాష్, చుంచు రాజయ్య, గంధశీల బిక్షపతి, శివరాత్రి ఎల్లయ్య,బూషి యాదగిరి,నల్ల మహేష్,బూషి సాయిబాబా,బొంత విఘ్నేష్, కందుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకలు శాసనసభ్యులు బత్తుల

**-లక్ష్మారెడ్డి బోనం సమర్పణ**



**ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ ప్రాంతంలో జరిగిన బోనాల పండుగ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేశారు. ఆడపడచులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొన్నారు. పండుగ సంబరాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, పూజలు చేశారు.

# సమయపాలన పాటించాలి...

**-మలేరియా,డెంగీ విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి...**
**-పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్....**
**-పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**





**ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి/వరంగల్:**
వైద్యాధికారులు,సిబ్బంది సమయపాలన పాటిస్తూ మానవతా దృక్పథంతో రోగులకు వైద్యం సేవలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు .గురువారం వరంగల్ నగరంలోని పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,పైడిపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని, ఆరేపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా సందర్శించి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాకిదులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. యుపీహెచ్సీలో అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న ఔషధాలు,ఔషధాల జారీ వివరాల రిజిస్టర్ లను పరిశీలించారు.తద్వారా పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆశ వర్కర్ల గురించి ఆరా తీయగా వారు హెల్త్ క్యాంప్ లో ఉన్నారని యూపీహెచ్సి సిబ్బంది తెలుపగా, పైడిపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్న ఆశా వర్కర్లతో పాటుగా వైద్యం చేయించుకుంటున్న పేషెంట్స్ లతో కలెక్టర్ నేరుగా వీడియో కాల్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసిన అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మందుల పిచికారి చేస్తున్న సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ప్రణాళిక బద్ధంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు



ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా డెంగీ విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ నోడల్ ఆఫీసర్ మోహన్ సింగ్, మహమ్మద్ ఇక్బాల్, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టైగర్ హరికృష్ణ 6వ వర్ధంతి


**-హరికృష్ణ చిత్రపటానికి నివాళులర్పించిన**
**-టిటిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్.**



**ప్రజాస్వేచ్ఛ /మిర్యాలగూడ ప్రతినిధి:**
తెలుగుదేశం పార్టీ చైతన్య రథసారధి మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యులు టైగర్ నందమూరి హరికృష్ణ ఆరవ వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సుకై అహర్నిశలు తపిస్తూ నిబద్ధత నిజాయితీ గల నాయకుడు రైతుల పక్షాన పోరాడిన యోధులు పార్లమెంటులో తెలుగు వాణి గళం వినిపించిన దీరశాలి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి పార్టీ కార్యకర్తలకు అండదండగా ఉండే మహనీయులు మన మధ్యల లేకపోవడం బాధాకరమన్నారు. అటువంటి నాయకులను ఇచ్చిన పార్టీలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ఔన్నత్యాన్ని చాటే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డే పోయిన శ్రీనివాస్, రావిరాల నాగేందర్, మచ్చసైదులు, చెవుల అనంత రాములు,గోపాలకృష్ణ బిసి నాయకులు మురళి యాదవ్, దాసర జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా చందేపల్లి ముద్దు బిడ్డ ప్రొఫెసర్ ఎర్ర జహంగీర్





**ప్రజాస్వేచ్ఛ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం చందేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర జహంగీర్ ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ ( అధిపతి )గా నేడు ప్రొఫెసర్ వై జహంగీర్ ( మాదిగ ) పదవి బాధ్యతలు స్వీకరించారు. 50 ఏళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో దళిత ముద్దుబిడ్డ దళిత వర్గాల మార్గదర్శకులు ఎర్ర జహంగీర్ మాదిగ మొట్ట మొదటిసారిగా ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా సీనియర్ ప్రొఫెసర్లు మరియు ప్రొఫెసర్లు మరియు నా సహోద్యోగులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా నియమితులవడం నాకు ఒక గొప్ప అవకాశంగా భావిస్తునని అని, నా విభాగానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనుబంధ కళాశాలలు మరియు రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం హెడ్ గా ప్రొఫెసర్ వై జహంగీర్ మాదిగ నియామకం కావడంతో చందేపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు, గ్రామస్తులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.

## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రన్నీ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**-వికలాంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**







**ప్రజాస్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు. మండలంలోని గోవింద్ తండా గ్రామంలో రాజేష్ అనే యువకుడు సొంత నిధులతో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం రోజు ప్రారంభించారు. అనంతరం బొమ్మలరామారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వికలాంగులకు ఉచిత బస్ పాస్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

# భాషా పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

భాష కేవలం మాట్లాడడానికే పరిమితం కాదని, అది సంస్కృతీ సంప్రదాయాల వారధి అని దానిని పరిరక్షించినపుడే మన వారసత్వపు విలువలు కొనసాగుతాయని, కనుక భాషా పరిరక్షణ కొరకు అందరు నిబద్ధులై ఉండాలని కె.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, తెలుగు శాఖాధ్యక్షులు మల్లిరెడ్డి భీమార్జున రెడ్డి పిలుపునిచ్చారు. కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్య0లో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని నిర్వహి0పబడిన తెలుగుభాషా దినోత్సవానికి అధ్యక్షత వహించిన ఆయన గిడుగు చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ తెలుగు భాషపట్ల తెలుగు వారికే చిన్న



చూపు ఉందని, అది మన వారసత్వ సంప్రదాయానికి, సంస్కృతికి గొడ్డలిపెట్టు లాంటిదని, పరభాషా వ్యామోహాన్ని వదిలిపెట్టాలని సూచించారు. ఇతర భాషలు నేర్చుకోవడం అవసరమే కాని మన మాతృభాషను తక్కువచేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమ0లో సీనియర్ అధ్యాపకులు వెంకట రమణ, నాక్ సమన్వయకర్త నాగరాజు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.జాతీయ క్రీడల దినోత్సవం: హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతిని కళాశాల లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భీమార్జున రెడ్డి ధ్యాన్ చంద్ చిత్రపటాన్ని పూలమాలతో సత్కరించి, అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమ0లో క్రీడా శాఖ ఇంచార్జ్ డా. పి. రవీందర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని కలిగిస్తాయని విద్యార్థులు క్రీడలలో నైపుణ్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

## గణపతినవరాత్రి ఉత్సవాలకు మహిమెమోరియల్ యూత్ క్లబ్ సభ్యులు దూరం

-మహి మెమోరియల్ యూత్ అధ్యక్షుడు- ఉపేంద్ర చారి



ప్రజాస్వేచ్ఛ న్యూస్ - నర్సింహులపేట

నర్సింహులపేట మండలం రామన్నగూడెం గ్రామంలో మహి మెమోరియల్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాలను ఈసారి నిర్వహించడం లేదని యూత్ అధ్యక్షుడు ఉపేంద్రాచారి అన్నారు.యూత్ సభ్యులైన రహీం పాషా-శ్రావణ్ ఇద్దరు మిత్రులు అనివార్య కారణాల వల్ల కోల్పోవడం జరిగిందని. వాళ్ళ మృతికి సంఘీభావంగా ఈసారి నవరాత్రి ఉత్సవాలకు దూరంగా ఉండాలి అని యూత్ సభ్యులందరు కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగింది.. ఈ సమావేశంలో యూత్ అధ్యక్షుడు ఉపేంద్రాచారి, ఉపాధ్యక్షుడు ఉమేష్,సురేష్,మనోజ్,రవి, వినయ్, సంపత్,సందీప్,రవి,స్వామి పాల్గొన్నారు

## హైదరాబాదులో దశదిన కర్మ కార్యక్రమంలో ప్రముఖులు హాజరు



ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

హైదరాబాదు నగరంలోని బి.ఎన్. రెడ్డి నగర్, విజ్ఞానపురి టీచర్స్ కాలనీలోని మిర్యాలగూడ పట్టణ బీఆర్ఎస్ నాయకుడు చిరుమామిళ్ల వేణుగోపాలరావు తల్లి, చిరుమామిళ్ల విజయలక్ష్మి దశదిన కర్మ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, మృతురాలి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, తడకమళ్ళ పిఏసిఎస్ చైర్మన్ పాదూరి సంజీవరెడ్డి, ఐల వెంకన్న, నాగభూషణం, ఎండి సలీం, పేలప్రోలు హరిబాబు, అంబడి సైదిరెడ్డి, పుట్టా నరేందర్ రెడ్డి, పాదూరి శేఖర్ రెడ్డి, కపిల్ శ్రీనివాస్ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వీరు పాల్గొనడం ద్వారా చిరుమామిళ్ల కుటుంబానికి తమ అండగా ఉంటున్నారని, వారి తల్లి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారని పలువురు పేర్కొన్నారు.

## విజయలక్ష్మి చిత్రపటానికి ఘన నివాళులు

-నల్లమోతు భాస్కర్ రావు



ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీ కి చెందిన చిరుమామిళ్ల వేణు తల్లి అయిన చిరుమామిళ్ల విజయలక్ష్మి ఇటీవలే పరమపదించారు. కాగా గురువారం, దశదీన కర్మ హైదరాబాద్ లో వారి స్వగృహము నందు నిర్వహించారు. విజయలక్ష్మి దశదీనకర్మకు మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై వారి చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారు వారి వెంట ఉద్యమ నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ జేరిపోతుల రాములు గౌడ్, మాజీ రైతు బంధు జిల్లా కమిటీ మెంబర్ చౌగాని బిక్షం గౌడ్, పరిమి రామవతారం, కట్కూరి శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## మడికొండ సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాస్వేచ్ఛ /మడికొండ :

మడికొండ పోలీస్ స్టేషన్ సిఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి కిషన్ ను మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్ ఆధ్వర్యంలో మడికొండ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ కిషన్ కు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు యాదవ్, బిల్ల రవీందర్, వాసుకుల శ్రీను నవీన్ యాదవ్, అర్జున్ శివ నాగరాజు, వినయ్, చంటి, సామెల్, గోపి, నాగరాజు, కార్తీక్, పులి విష్ణు, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాష్ట్ర కార్యదర్శిగా జక్క నాగేశ్వరరావు

-నియమించిన బీసీ సంఘం

ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి



మిర్యాలగూడ, హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ చేతుల మీదుగా బీసీ సంక్షేమ సంఘం డైనమిక్ లీడర్ గుర్తుంచి మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన జక్కా నాగేశ్వరరావును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్నుకోవడం జరిగినది సుమారు 15 సంవత్సరాల నుంచి బీసీల హక్కుల కోసం పోరాడుతూ బీసీలకు వర్గీకరణ తర్వాతనే సానికి ఎన్నికల్లో ప్రకటించాలని వారు కొని ఆడారు తన నియమకానికి సహకరించిన ఆర్ కృష్ణ కు ధన్యవాదాలు తెలుపుతూ బీసీల హక్కుల కొరకై పోరాడతాను తెలియజేస్తున్నాను. మన డైనమిక్ లీడర్ నాగేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు

## ప్రైవేట్ టీచర్స్ కు అవార్డులు ప్రకటించాలి

-తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు

ప్రజాస్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :



ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులకు అందజేసే అవార్డులను గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో బోధన అందిస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వమే అవార్డులను ప్రకటించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మను గురువారం తన కార్యాలయంలో కలిసి టిపిటిఎఫ్ జిల్లా కమిటీ నుంచి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్ లో పనిచేసే ప్రైవేట్ టీచర్స్ కూడా ప్రభుత్వం అవార్డులను ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సరితూగే విద్యను ప్రైవేట్ టీచర్స్ అందిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'టీచర్స్ డే' సందర్భంగా ప్రతి ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేసే ప్రైవేటు టీచర్స్ కు ఆయా యాజమాన్యాలు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రభుత్వం సెలవు దినాలలో ప్రయివేట్ టీచర్స్ కూడా సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గద్దల నాగరాజు, భాస్కర్ రావు, డేవిడ్ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలి

-స్నేహ కార్యక్రమాలను విజయవంతం చేయండి.
-బాలిక సంఘాలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది కావాలి.
-జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు భవాని దయాకర్







ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి/ వర్ధన్నపేట:

బాలికా సంఘాల ఏర్పాటుతో ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లు మునిగాల దయాకర్, భవాని సూచించారు గురువారం మండల కేంద్రంలో బృందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో స్నేహ కార్యక్రమాలపై గ్రామస్థాయి ట్రేనర్లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 11 నుండి 19 సంవత్సరాల లోపు కౌమర దశ బాల బాలికలకు వయసుతో పాటు శరీరంలో వచ్చే మార్పులు, వారి ఎదుర్కొనే పలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత శిక్షకులపై ఉందన్నారు. బాలికల బాలికల సంఘాలే దేశానికి రేపటి బంగారు భవిష్యత్తుకి పునాది రాళ్లు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఐసిడిఎస్ సిడిపిఓ డెబోరా, ఏపీఎంలు అశోక్,వేణు, సుధాకర్, సీసీలు మాస్టర్ ట్రేడర్స్ గోలి కొమురయ్య, రమేష్, అనిల్, మండల సమైక్య ప్రతినిధులు అరుణ, సునీత, వివిధ గ్రామాల గ్రామస్థాయి ట్రేనర్స్ వివోఏలు తక్కలపల్లి పద్మావతి, కత్తి స్రవంతి, పద్మ, కవిత, జ్యోతి, కొండేటి సుమన్, బాబు, సుజాత, మంజుల, స్వరూప, రమా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

-కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంచి రాములు సౌజన్యంతో

ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గట్టికొప్పుల వెంకమ్మ బుధవారం మృతి చెందడం జరిగింది.పేద కుటుంబం కావడంతో వారి కుటుంబానికి గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు10,000/పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం,పాశం స్వామి,పర్వతం రాజు,బుగ్గ శ్రీనివాస్, కళ్ళెం జంగారెడ్డి, బండారు మై,బుగ్గ రవి,ఈదుల అంజయ్య,వడ్లకొండ లాలయ్య,వడ్డేమాన్ శ్రీనివాస్,వడ్డేమాన్ మధు,వడ్డేమాన్ రవి, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని ఆహార పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

-ఎమ్మెల్యే బి ఎల్

ప్రజాస్వేచ్ఛు/మిర్యాలగూడ ప్రతినిధి



మిర్యాలగూడ పట్టణంలోని కరాచీ బేకరిలో ప్రొడక్ట్స్ నాణ్యత లేవని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఫిర్యాదుల దృశ్యం పై బేకరిని సందర్శించి పదార్థాల నాణ్యతను పరిశీలించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ అర్ యాజమాన్యంతో మాట్లాడుతూ నాణ్యతా రహిత పదార్థాలను అమ్మి ప్రజల ఆరోగ్యాలతో వ్యాపారం చేయకూడదు. మరలా ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణంలోని ప్రతి ఒక్క తినుబండారాలు అమ్మేటువంటి షాప్ లలో నాణ్యత లేకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వంగాల మల్లా రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన

### -బీ.ఆర్.ఎస్ పార్టీ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ



ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

మిర్యాలగూడ పట్టణ 25 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మరియు అభ్యాస విద్యాసంస్థల ఛైర్మన్ వంగాల నిరంజన్ రెడ్డి తండ్రి అయిన వంగాల మల్లా రెడ్డి ఇటీవలే వృద్ధాప్యంలో స్వర్గస్తులయినారు. కాగా ఈ రోజు వారి పెద్ద కర్మ వారి స్వస్థలం అయిన మాడ్గులపల్లి మండలం కన్నెకల్ గ్రామములో నిర్వహించారు.. వంగాల మల్లా రెడ్డి పెద్దకర్మకు మిర్యాలగూడ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై మల్లా రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తలకొల శ్రీధర్ రెడ్డి, కర్ర శ్రీనివాస రెడ్డి, తీరంశెట్టి కోటేశ్వర రావు, దేశగాని శ్రీను, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ జానీ మరియు మల్లా రెడ్డి కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు..

# దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సమావేశమైన

## భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి..

ప్రజాస్వేచ్ఛ సికింద్రాబాద్

నియోజకవర్గ పరిధిలోని ఆలేరు, జనగామ మరియు జిల్లా కేంద్రమైనటువంటి భువనగిరి స్టేషన్ లలో అదనపు హాల్టింగులు ఫ్రీక్వెన్సీ ని పెంచాలని అభ్యర్థించిన చామల భువనగిరి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ట్రైన్స్ హల్టింగ్ లు మరియు ఫ్రీక్వెన్సీని పెంచాలని వినతి పత్రం సమర్పించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి

1) రైలు నం:12764 పద్మావతి ఎక్స్‌ప్రెస్ జిల్లా కేంద్రమైన భువనగిరిలో ఆగడం లేదు మరియు ఈ రైలును అందుకోవడానికి చాలా మంది ప్రజలు ప్రయాణికులు 70 కి.మీ ప్రయాణించవలసి వస్తుంది.

2) మచిలీపట్నం నుండి బీదర్ రైలు నంబరు 12749 ఆగదు (మచిల్‌పట్నం ఎక్స్‌ప్రెస్) భువనగిరి, ఆలేరు, జనగామ స్టేషన్‌లలో ఆగడం లేదు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

3) కాకతీయ ట్రైన్ భువనగిరి స్టేషన్ ఉదయం 8 గంటలకు చేరుకోవడానికి పాత సమయం కావాలి. ప్రస్తుతం 3 స్టేషన్లకు (జనగామ, ఆలేరు, భువనగిరి) ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య వస్తుంది, ఈ మూడు స్టేషన్లకు ఉదయం 7-8 గంటలకు రావాలి.

4) రైలు నం: 67264 సికింద్రాబాద్ నుండి వరంగల్ వరకు పుష్పల్ రైలు ప్రయాణీకులకు మాత్రమే ఆధారం, ఇది గతంలో 4 ట్రైన్డ్ ఫ్రీక్వెన్సీని ఉపయోగించేది మరియు ఇప్పుడు అది ఉదయం పైకి మరియు సాయంత్రం ఒకసారి డౌన్ వార్డులో మాత్రమే ఉంది. మొత్తంమీద ఈ పట్టణాలకు 60 నుండి 100 కి.మీ దూరం మరియు తరచుగా రైళ్లను అందించడం



సహాయపడుతుంది విద్యార్థి/ఉద్యోగులకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం మెట్రో/ఎంఎంటీఎస్ సౌకర్యాలు కూడా లేవు మరియు ఏదైనా జోక్యం చేసుకుంటే హైదరాబాద్ నగరంలో గృహాలు కొనుగోలు చేయలేని దిగువ మధ్యతరగతి కుటుంబాలకు మరింత ఉపాధి అవకాశాలు మరియు విద్య లభిస్తుంది. ఈ విషయంలో నేను పైన పేర్కొన్న రైళ్లకు అదనపు హాల్టింగ్ మరియు ఫ్రీక్వెన్సీని పెంచాలని అభ్యర్థిస్తున్నాను మరియు అవసరమైన వాటిని చేయవలసి ఉంది. ఈ కార్యక్రమం లో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ గారు, రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి గారు తదితరులు ఉన్నారు.

**-దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సమావేశమైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఆలేరు జనగామ మరియు జిల్లా కేంద్రమైనటువంటి భువనగిరి స్టేషన్లో అదనపు**



తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హల్టింగులు ప్రెగ్నెన్సీ ని పెంచాలని అభ్యర్థించిన మన చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ గారు ట్రైన్స్ హెూల్డింగులు ఫ్రీక్వెన్సీ ని పెంచాలని వినతి పత్రము సమర్పించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి దీనివల్ల మనకు రైల్వేలో మనకు ఆలేరు జనగామ భువనగిరి ప్రాంతంలో దీనికి సంబంధించిన దక్షిణ మధ్య రైల్వేలో అదనపు ఎక్కువగా హెూల్డింగ్స్ రావాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ గారికి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నాను నేను తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటర్న్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వారికి ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను**

# లబ్ధిదారుల ఇళ్ల వద్దకి వెళ్లి చెక్కులు పంపిణి





### -స్థానిక ఎమ్మెల్యే జారే తో కలిసి 13 లక్షల చెక్కుల పంపిణీ
### -ఎంపీ రఘురాం రెడ్డి

ప్రజాస్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా

అశ్వారావుపేట ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్యసేవలు పొందిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం గురువారం స్వయంగా లబ్ధిదారుల ఇళ్ళకి వెళ్లి అందజేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలిసి చంద్రుగొండ మండలంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దుద్దుకూరు, దామరచర్ల, అయ్యానపాలెం, చంద్రుగొండ, బెండలపాడు, తిప్పనపల్లి తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.. వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గంలో 157 మందికి మొత్తం రూ. 13.50 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని..అన్ని రకాలుగా ఆదుకుంటామని అభయం ఇచ్చారు. అనంతరం స్టేడియం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అశ్వారావుపేట లో రూ.3 కోట్ల నిధులతో నిర్మించనున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భూమి పూజ చేశారు. వానలో సైతం శంకుస్థాపన కు వచ్చిన విద్యార్థులను ఎంపీ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ..క్రీడా వేదికను అన్ని అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని, ఇండోర్ బ్యాట్మెంటన్ కోర్టు నిర్మిస్తామని, క్రీడా అంశంలో కేంద్రం నుండి అన్నిరకాలుగా నిధులు తెస్తానని అన్నారు. విద్యార్థులతో కలిసి పలు పాఠశాలల విద్యార్థులతో కలసి తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి కోరారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా యువజన,క్రీడల శాఖాధికారి పరంధామ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, నాయకులు జూపల్లి రమేష్, కొప్పుల చంద్రశేఖర్, తుమ్మ రాంబాబు, చిన్నిశెట్టి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో

# జాతీయ క్రీడ దినోత్సవం




ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి/ వర్ధన్నపేట:

మేజర్ ధ్యాన్చంద్ పుట్టినరోజు ను పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం వర్ధన్నపేట మండలం ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగరాజు సదానంద్ ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ధ్యాన్చంద్ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాల అలంకరణ చేశారు. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ జీవిత క్రీడా విశేషాలు ప్రతిరోజు క్రీడల్లో విద్యార్థులు పాల్గొనడం వలన కలుగు లాభాలను విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలకిషన్, వేణు కుమార్,మాధవి, వెంకటస్వామి,భూక్య హరిలాల్, కుమార్,వెంకటేశ్వర్లు, ప్రభాకర్, పి ఈ టి రఘువీర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబాన్ని ఆర్థిక సహాయం

### చేసిన పేడుదల అమరేందర్ రెడ్డి



ప్రజాస్వేచ్ఛ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం

ముస్త్యాల గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో చనిపోయి గ్రామ నిరుపేద కుర్మ సామాజిక వర్గానికి చెందిన బైర ఐలవ్వ ప్రమాదవశాత్తు ఇంటి దగ్గర కరెంట్ షాక్ తో మరణించిన విషయం తెలుసుకొని NRI పేడుదల అమరేందర్ రెడ్డి ఫోన్ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి , వారి సోదరులైన గ్రామ మాజీ సర్పంచ్ మరియు సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పెడుతలఎల్లారెడ్డి గారి ద్వారా 5,000 రూపాయల వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకుఅందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు S . జగన్ , M రవితేజ, E . రాజలింగం, D . రాజు, కురుమ సంఘం నాయకులు B . శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా ప్రావీణ్యాన్ని మర్చిపోరాదు

### -గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మెటి శ్రీనివాసశర్మ
### -గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



ప్రజాస్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ఉన్నత చదువుల నిమిత్తం ఎన్ని భాషలు నేర్చుకున్నప్పటికీ మాతృభాష తెలుగు ప్రావీణ్యాన్ని మరిచిపోవద్దని తెలంగాణ సాంఘిక, సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కుర్మెటి శ్రీనివాసశర్మ అన్నారు. గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలనందు తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసశర్మ, విద్యార్థినులు, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన గావించారు. విద్యార్థినులు గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలవేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యాపకులు మాట్లాడుతూ... తెలుగు భాష ప్రాముఖ్యతని, గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషకు పట్టం కట్టించిన విధానాన్ని వివరించారు. ఆటల ద్వారా ధ్యాన్ చంద్ దేశానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చాడని క్రీడల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థినులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అతియాబేగం, కళాశాల తెలుగు అధ్యాపకులు కె.ఉషారాణి, పి.లీల,కళాశాల పీడీ వై.చామంతి, అధ్యాపకుల బృందం, విద్యార్థినుల బృందంపాల్గొని విజయవంతం చేశారు.

# ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహణ



ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

ఆలగడప ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వెంకటాద్రిపాలెం సబ్ సెంటర్ లోని కేశవ నగర్ గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించి జ్వరాలు కీళ్ళ నొప్పులతో బాధ పడుతున్న వారికి చికిత్స అందించారు వర్షా కాలంలో వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికేన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలే అవకాశాలు అధికంగా ఉంటుంది కావున ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు కంటైనర్ లో నిల్వ ఉన్న నీటిని కాళి చేయించారు ఈ కార్ర్యమంలో వైద్యాధికారి డాక్టర్ షేక్ మోయిద్ , డాక్టర్ శిరీష, హెచ్ ఈ ఓ ప్రభాకర్, వాసుదేవరెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎం ఆశాలు, నర్సిరెడ్డి , గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

# శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఎంటర్ప్రైజెస్ ను ప్రారంభించిన

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్**



ప్రజాస్వేచ్ఛ/మిర్యాలగూడ ప్రతినిధి

దామరచర్ల మండల కేంద్రంలో రాయికింది శ్రీనివాస్ కొత్తగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ షాప్ ను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, షాపు దినదిన అభివృద్ధి చెంది మంచి ఎదగాలని ఆకాంక్షించారు. శంకర్ నాయక్ కూడా ఇదే విధంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-జాడి రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**



ప్రజాస్వేచ్ఛ/కాన్నాయిగూడెం



నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు ప్రభుత్వ డిమాండ్ చేశారు.గురువారం నేతకాని సమస్యలు పరిష్కరించాలని నేతకాని కులసంఘం నేతలు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కుల హక్కుల పరిరక్షణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు మాట్లాడుతూ నేతకానిలకు ఎస్సీ కార్పొరేషన్ నిధులలో తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. హైదరాబాద్ వేదికగా నేతకాని కులస్తులకు నేతకాని భవన్ ఏర్పాటు చేయాలన్నారు. నేతకానీలకు విద్య ,ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని,నేతకానిలకు సివిల్స్, గ్రూప్స్ లో ఫ్రీ కోచింగ్ ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, మొదలగు నేతకాని సమస్యలపై ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దికొండ కాంతారావు, మంగపేట మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు, కన్నాయిగూడెం అధ్యక్షులు సునారికాని రాంబాబు,జనగం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాల నిర్వహణకు సహకారించాలి





**-స్తంభాధి గణేష్ ఉత్సవ కమిటీ,పీస్ కమిటీల సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

ప్రజాస్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాన్ని శాంతి సామరస్యాన్ని కాపాడుకుంటూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ సూచించారు. సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభం కానున్న గణేశ్ నవరాత్రుల ఉత్సవాల కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. నగరంలోని సిక్వెల్ ఫంక్షన్ హాల్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,నిర్వాహకులు,పీస్ కమిటీలతో వినాయక నవరాత్రి విగ్రహాల ఏర్పాట్లు, బందోబస్తుపై పోలీసు కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ప్రధానంగా మండపాల ఏర్పాటుకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ముఖ్యంగా మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, నిబంధనలను మండపం నిర్వాహకులు, కమిటీలు పాటించాలని సూచించారు. గణేష్ మండపంలో 24 గంటల పాటు విధిగా వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని,అంతే కాకుండా భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు వినాయక ఉత్సవాల భద్రతకు సంబంధించి,పోలీసు, నగరపాలక సంస్థ,అగ్ని మాపక శాఖ,నీటి పారుదల శాఖ, వైద్య శాఖ,విద్యుత్,రవాణా తదితర శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి సమన్వయంగా పనిచేస్తూ, శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా జరుపుకునేలా కృషి చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు వినాయక నిమజ్జనోత్సవానికి జిల్లా పరిధిలో ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సెప్టెంబర్ 16 న జరిగే గణేష్ నిమజ్జనం కోసం భారీ పోలీసు బందోబస్తుతో పాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు స్విమ్మర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాలు జిల్లా యంత్రాంగంఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా చెరువులు, ఇతర నిమజ్జన నీటి కుంటల వద్ద వీధి దీపాలు,ఫ్లడ్ లైట్లు, అవసరమున్న మేర క్రేన్లను ఏర్పాటు చేయనున్నట్లు పెర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం గణేశ్ నిమజ్జనం జరిగే చెరువు కట్టల వద్ద విద్యుత్ లైట్లను,బారికేడ్లు, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కొన్ని సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లగా,స్పందించిన సీపీ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గణేష్ మండపాల నిర్వాహకులకు సిపి సూచనలు సూచనలు ఇచ్చారు గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ దరఖాస్తు చేస్తున్నప్పుడు కమిటీ అధ్యక్షుడు/ కార్యదర్శి/ట్రెజరర్/సభ్యులు/ నిర్వాహకుల పేర్లు సంప్రదింపు నంబర్లు పొందుపర్చాలి. విగ్రహం ఏర్పాటు స్థలం ప్రైవేట్ వ్యక్తికి చెందినదైతే, సంబంధిత వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతర లేదని ధృవీకరణ పత్రం పొందాలి. నిర్వాహకులు "విగ్రహాలను రహదారిలో కాని వివాదాస్పద స్థలాల్లో ప్రతిష్టించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము. ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీగా వుండే రహదారులపై విగ్రహాలను ఏర్పాటు చేయ కూడదు.పోలీసులకు సమర్పించేటప్పుడు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి మరియు దానిని వారి దరఖాస్తులకు జతచేయాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ నివారించేందుకు.నాణ్యమైన విద్యుత్ తీగలు పరికరాలు గణేష్ పండల వద్ద ఉపయోగించాలి. మండపాల వద్ద డిజె లకు అనుమతి ఇవ్వబడదు, రెండు మైక్ తో కూడిన స్పీకర్లు (ధ్వని పరిమాణం తప్పనిసరిగా నాన్ డిస్ట్రబెన్స్ లెవెల్లో ఉండాలి) మాత్రమే అనుమతించబడతాయి. అదేవిధంగా ఉదయం 6.00 నుండి రాత్రి 10.00 వరకు సమయాలను అనుసరించి మైక్ సౌండ్ సిస్టమ్ వినియోగించాలి.గణేష్ మండపాల జియో ట్యాగింగ్ కోసం నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి. గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో అసౌకర్యాన్ని నివారించేందుకు నిర్వాహకులు చోరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. నిర్వాహకులు వారి రోజు వారీ కార్యక్రమాలు,విగ్రహాలను నిమజ్జనం చేసే స్థలం మరియు మార్గాన్ని తప్పనిసరిగా సమర్పించాలి.ఏదైనా పెద్ద కార్యక్రమం "అన్నదానం" మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లు ఉంటే ముందుగా పోలీసులకు తెలియజేసినట్లయితే పోలీసులు తగినంత బందోబస్తు ఏర్పాట్లు చేస్తారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు అసభ్యకరమైన నృత్యాలు,కార్యక్రమాలు చేపట్టకూడదు. విగ్రహాల దగ్గర మద్యం అమ్మకూడదు లేదా సేవించకూడదు. విగ్రహాల వద్ద రాజకీయ ప్రసంగాలు అనుమతించబడవనీ గుర్తుపెట్టుకోవాలి. ప్రతి గణేష్ మండపంలో ఇద్దరు సభ్యులు 24 గంటలు ఉండేలా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. ఏదైనా అవాంఛనీయ సంఘటనలు అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా గణేష్ పండళ్ల చుట్టూ తిరుగుతుంటే సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేస్తున్నాం.ప్రతి గణేష్ మండపం వద్ద నోటీసు బోర్డును,పాయింట్ బుక్ ఏర్పాటు చేసి తప్పనిసరిగా నిర్వాహకుల సంప్రదింపు నంబర్లు మరియు వివరాలను పొందుపర్చాలి. ప్రతి గణేష్ మండపం వద్ద తప్పనిసరిగా విద్యుత్ శాఖ,పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ వంటి సంబంధిత అధికారులందరి సంప్రదింపు నంబర్లను అందుబాటులో వుంచాలి.అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రతి మండపం దగ్గర తప్పనిసరిగా ఫైర్ ప్రూఫ్గా ఉండేలా చూసుకోండి. తగినంత నీరు ఇసుక అందుబాటులో వుండాలి. విగ్రహాల వద్ద దీపాలను వెలిగించేటప్పుడు అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే తప్పనిసరిగా స్టీల్ ప్లేట్లో దీపాలు ఉండేలా నిర్వాహుకులు చూసుకోవాలి. ఏలాంటి జంతువు కూడా మండపంల్లోకి ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నిర్వాహకులు అపరిచితులను అనుమతించకూడదు. మరియు మండపంలోకి ఎలాంటి సామాన్లు లేదా పార్సెల్లను అనుమతించవద్దు. మరియు కార్లు/మోటార్ సైకిళు /స్కూటర్/ఇతర వాహనాలను మండపం దగ్గరగా పార్కింగ్ చేయకూడదు.ఆర్గనైజర్లు తప్పనిసరిగా తమ మండపం వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి.నిమజ్జనం కార్యక్రమానికి పరిమిత సంఖ్యలోనే అనుమతించబడతారు. ఊరేగింపు వాహనం ముందుగానే సిద్ధం చేసుకోవాలి. వాహనం యొక్క డ్రైవర్ మద్యం సేవించకూడదు. సరైన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి. ఊరేగింపు రోజున నిర్వాహుకులు పోలీసులకు సహకరించాలి. ఊరేగింపులో ఉన్నప్పుడు మరియు నిమజ్జనం సమయంలో క్యూ లైన్ను పాటించాలి.నిమజ్జనం జరిగే ప్రదేశాలలో పిల్లలు రాకుండా చూసుకోవాలి.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు. అలాంటి ప్రచారాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.సోషల్ మీడియాలో అసభ్యకరమైన మతపరమైన సందేశాల రూపంలో పుకార్లు వ్యాప్తి చేసే వ్యక్తులపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.గణేష్ మండపాల వద్ద ఈవ్ టీజింగ్, రాజకీయ నినాదాలు లేకుండా చూసుకోవాలి.సమావేశంలో అడిషనల్ డీసీపీ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,సాంబరాజు, సిఐలు ఉదయ్ కుమార్, బాలకృష్ణ, రమేష్,భాను ప్రకాష్ ,మోహన్ బాబు,సతీష్, కమిటీ సభ్యులు వినోద్ లాహుటి, జైపాల్ రెడ్డి, సుధాకర్,రామారావు , విద్యాసాగర్, పీస్ కమిటీ సభ్యులు హఫీజ్ జావిద్, ఆజీజ్,ఆషీఫ్,ఖాసీం,తౌఫిజ్ అహ్మద్,జామల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డెంగీలో.. ప్లాస్మా లీకేజీ.. జర జాగ్రత్త

**-డాక్టర్ నారగానీ రాంప్రసాద్**

ప్రజాస్వేచ్ఛ/ ఖమ్మం బ్యూరో:-

డెంగి సోకితే ప్లేట్లెట్లు తగ్గడం కంటే.. ప్లాస్మా లీకేజీ ఎక్కువ ప్రమాదమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం డెంగీ కేసులు పెరుగుతున్నాయని జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ నారగానీ రాంప్రసాద్ సూచించారు.గాంధీ, ఉస్మానియా, నిలోఫర్, ఫీవర్ ఆసుపత్రుల్లో ఎక్కువ మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు.

**ప్లాస్మా లీకేజీలు ఎలా గుర్తించాలంటే..**

డెంగీ వైరస్తో రక్త నాళాల్లోని ఎండోథిలియం పొరలో వాపు వచ్చి మధ్యలో ఖాళీలు ఏర్పడతాయి. తద్వారా రక్తంలోని ప్లాస్మా లీకేజీ అవుతుంది. కొందరిలో డెంగీ సంక్లిష్టం కావడానికి ప్లాస్మా లీకేజీ ప్రధాన కారణం.



కాళ్లు, కంటిచుట్టూ వాపు, రక్తంలో హెమటోక్రిట్ స్థాయిలు పెరగడం, పల్స్, బీపీ పడిపోవడం, కాళ్లు, చేతులు చల్లబడటం, వాంతులు, కడుపులో తీవ్రమైన నొప్పి తదితర లక్షణాలు కన్పిస్తే.. ప్లాస్మా లీకేజీగా భావించి అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు. ఆలస్యం చేయడం వల్ల హెమరేజిక్ షాక్ సిండ్రోమ్కు దారి తీసి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని తెలిపారు.

**నిర్లక్ష్యం పనికి రాదు -డాక్టర్ నారగాని రాంప్రసాద్...**

డెంగీ సోకితే భయపడాల్సిన అవసరం లేదు.నిర్లక్ష్యం కూడా పనికి రాదు. డెంగీకి ఎలాంటి మందులు లేవు.జ్వరం వస్తే పారాసిటమాల్ తో పాటు ఫ్లూయిడ్స్ ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.పది శాతం మందిలో కొంత ప్లాస్మాలీకేజీల ముప్పు ఉంటుంది.ప్లాస్మా లీకేజీ లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.

# ఎయిడ్స్ అంటురోగం కాదు "అంటించుకునే రోగం"

–డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు






**ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి/ వరంగల్:** ఎయిడ్స్ అంటురోగం కాదని అంటించుకునే రోగమని.. ఎయిడ్స్ వ్యాదికి గురికాకుండా ప్రజలలో సరియైన అవగాహన కల్పించాలని వరంగల్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ గోపాలరావు సూచించారు.గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరంగల్ మీటింగ్ హాల్లో డిఎంహెచ్ఓ డాక్టర్ కే వెంకటరమణ ఆదేశాల మేరకు పల్లె పల్లె దావకాన వైద్యాధికారులు, సిబ్బందికి ఎయిడ్స్ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు హాజరై మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ దావకానాలతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా కూడా ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేయబడతాయని,ఎవరికైనా ఎయిడ్స్ లక్షణాలు ఉన్న అనుమానం ఉన్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాల వద్ద పల్లె దావఖానాలలోనే పరీక్షలు చేయించుకోని తగిన చికిత్సలు తీసుకోవాలని తెలిపారు. సాధారణంగా ఎయిడ్స్ సురక్షితముగాని లైంగిక సంపర్కం వలన, రక్తమార్పిడి వలన, కలుషితమైన సిరంజిల వలన, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తురాలైన తల్లి ప్రసవ సమయములోన బిడ్డకు వ్యాప్తి చెంది అవకాశము ఎక్కువగా ఉంటుంది .కాబట్టి ప్రతి వ్యక్తికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎయిడ్స్ వచ్చిన వారు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా సాధారణంగా జీవించవచ్చు అని తగిన చికిత్సలు తీసుకొని డాక్టర్ సలహా మేరకు పౌష్టిక ఆహారము తీసుకోవాలని తెలిపినారు.శిక్షణానంతరం ప్రజలకు గ్రామాలలో అవగాహన కల్పిస్తూ..పరీక్షలు చేస్తూ, చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు ,ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ ,వైద్యాధికారులు, డి పి ఎం మాధురి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి రథాన్ని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**ప్రజాస్వేచ్ఛ /హన్మకొండ ప్రతినిధి** ప్రతి సంవత్సరం శ్రావణ మాసం చివరి గురువారం రోజున ఎంతో వైభవంగా నిర్వహించే 31వ డివిజన్ న్యూ శాయంపేట పోచమ్మ తల్లి బోనాల జాతరలో సతీసమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,నాయిని నీలిమ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ,స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు,మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు,డివిజన్ అధ్యక్షుడు సురేందర్,సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.మొదటగా న్యూ శాయంపేట సర్కిల్ నుంచి కొబ్బరికాయ కొట్టి అమ్మవారి రథాన్ని ప్రారంభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# తీజ్,బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని

**ప్రజాస్వేచ్ఛ/హన్మకొండ ప్రతినిధి** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో జరిగిన తీజ్,బోనాల జాతర వేడుకల్లో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.కాజిపేట దర్గా,బాలసముద్రంలో జరిగిన పోచమ్మతల్లి బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు.అమ్మవారి కృపకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,అన్ని రంగాల్లో మహానగరం మరింత అభివృద్ధి జరగాలని కోరుకున్నారు.ఆలయాల పూర్వవైభవాలు ప్రజా ప్రభుత్వ పునర్నిర్మాణంలో మరింత వేగవంతం చేస్తున్నామని,ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించేల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. దీన్ దాయాల్ నగర్ లో జరిగిన తీజ్ వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు.యువతులు ప్రతి ఏటా శ్రావణ మాసంలో ఎంతో భక్తి శ్రద్ధలతో తమ కోరికలు నెరవేరాలని గోధుమలను మొలకలుగా చేసుకునే 9రోజుల కార్యక్రమంలో సంస్కృతి సంప్రదాయాలను అద్దం పట్టేలా చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. రాఖీపౌర్ణమి కి ప్రారంభం చేసి గోకులాష్టమి వరకు సాగె తీజ్ వేడుకల్లో అందరికి మంచి జరగాలని కోరుకున్నారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

# కొలనుపాక జైన,సోమేశ్వర దేవాలయం సందర్శించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ






**–స్వాగతం పలికిన ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ప్రజాస్వేచ్ఛ ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కి స్వాగతం పలికిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే, డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర . యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో భాగంగా నేడు ఆలేరు మండలం కొలను పాక గ్రామం లోని చారిత్రాత్మక అతి పురాతనమైన జైన్ మందిర్, శ్రీ సోమేశ్వర దేవాలయాల సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకి పుష్ప గుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని, అభిషేక పూజలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్. వేద పండితులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో రాష్ట్ర గవర్నర్ కు స్వాగతం పలికారు. తొలుత దేవాలయం ముందు బతుకమ్మలు, బోనాలు, కోలాటలతో మహిళలు స్వాగతం పలికారు.

# సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి కీలక ప్రకటన

**–నాకు టైమ్ ఇస్తే ఇంట్లో సామాను తీసుకుని బయటకి వెళ్తాను**




**ప్రజాస్వేచ్ఛ హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి** మహానగరం హైదరాబాద్‌లో చెరువులను ఆక్రమించి చట్టవిరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేస్తున్న విషయం తెలిసిందే.ఈ పరిణామం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కీలక ప్రకటన చేశారు.తన ఇల్లు చట్టవిరుద్ధంగా ఉంటే కూల్చివేయాలని అన్నారు.నాకు టైమ్ ఇస్తే ఇంట్లో సామాను తీసుకుని బయటకి వెళ్తాను. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు.ఇప్పటివరకు నన్ను ఏ అధికారీ కలవలేదు. నేను 2016–17లో అమర్ సొసైటీలో ఒక నివాసాన్ని కొనుగోలు చేశాను. నివాసానికి కొనుగోలు చేసినప్పుడు ఈ బిల్డింగ్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందన్న సమాచారం నా దగ్గర లేదు. నా ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ చట్టం ప్రకారం నోటీసులు ఇచ్చారు. 1995లోనే ఈ లే ఔట్‌కి పర్మిషన్ వచ్చింది. బీఆర్ఎస్ వాళ్లు నా ఇంటిని పట్టుకొని రాజకీయం చేస్తున్నారు. గత పదేళ్లలో ఎన్నో అక్రమాలు చేశారు అని తిరుపతి రెడ్డి పేర్కొన్నారు.

**హైడ్రాపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు.. స్పందించిన సీఎం రేవంత్**

అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న హైడ్రాపై జనాల్లో సానుకూల స్పందనే వస్తోంది. ఇదే సమయంలో హైడ్రాపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు కూడా నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లో హైడ్రా పేరు చెప్పి భయపెట్టి, బెదిరించి కొందరు కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు అందుతున్నాయి.వరుసగా వస్తున్న ఈ ఫిర్యాదులపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అధికారులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,అటువంటి అధికారులపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని అన్నారు.ఏసీబీ,విజిలెన్స్ అధికారులను అప్రమత్తం చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహదినం ను విజయవంతం చెయ్యాలి



**ప్రజాస్వేచ్ఛ/హన్మకొండ ప్రతినిధి** సెప్టెంబర్ 1 న పెన్షన్ విద్రోహదినం సందర్భాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యోగుల జెఎసి నిరసన ప్రదర్శనలు నిర్వహించాలనీ జేఏసీ చైర్మన్ గజ్జల రామ్ కిషన్ పిలుపునిచ్చారు.సిపిఎస్, యుపిఎస్ ను రద్దు చేసి ఒపిఎస్ ను పునరుద్దరించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు,కార్మికులు, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇ జెఎసి) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్ వద్ద నిరసన తెలపాలని ఈ రోజు భవనం లో జెఎసి స్టీరింగ్ కమిటీ సమావేశంలో నిర్ణయించడమైనది. కావున, జిల్లాలోని జెఎసి భాగస్వామ్య సంఘాల జిల్లా నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.సెప్టెంబర్ 1 (ఆదివారం)కార్యక్రమాన్ని ఐకమత్యంతో విజయవంతం చేయటానికి సన్నద్ధం చేసుకోవాలని కోరుతున్నాము. సెప్టెంబర్ 1 ఉదయం 11.00 లకు వరంగల్ జిల్లా కేంద్రం కలెక్టరేట్ ముందు, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టాలనీ నిర్ణయించడం జరిగింది. పెద్ద ఎత్తున ఉద్యోగులు ఉపాధ్యాయులు హాజరై ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యలను గుర్తుచేసి,వాటిని సాధించుకోవాలని జిల్లా చైర్మన్ గజ్జల రామ్ కిషన్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్, టీజీఓ నాయకులు రాజేష్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహధ్యక్షులు హేమ నాయక్ ,టి యస్ యు టి ఎఫ్ సంఘ జిల్లాప్రధాన కార్యదర్శి సృజన్ ప్రసాద్, కార్యదర్శి ఎన్ శ్రీనివాస్ ,బి.శ్రీనివాస్, తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ డాక్టర్ వెంకటస్వామి, పి ఆర్ టి యు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు మార్త శ్రీనివాస్ , తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాంబయ్య ,కార్యదర్శి భాను ప్రకాష్ నర్సంపేట యూనిట్ అధ్యక్షులు సురేష్ రెడ్డి కార్యదర్శి శ్రవణ్ కుమార్, సంగం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కార్యదర్శి సతీష్, నెక్కొండ అధ్యక్షులు శ్యాంసుందర్ కార్యదర్శి కృష్ణ మీనన్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు జోసెఫ్,అర్జున్, టిఎన్జి ఓస్ జిల్లా ప్రచార కార్యదర్శి షెంకేశి రాజేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ ఫ్లెక్సీ దహనం సిగ్గు చేటు..




**ప్రజాస్వేచ్ఛ ప్రతినిధి/వరంగల్ :** రాజ్యసభ అభ్యర్థి కోసం కవిత బెయిల్ కు సహకరించింది కాంగ్రెస్ పార్టీనేనని,కవిత బెయిల్ పై ప్రధాని మోడీని, బీజేపీని తప్పుపట్టడం సిగ్గు చేటని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. మండిబజారు లో బీఆర్ఎస్ నేతలు ప్రధాని మోడీ ఫ్లెక్సీ దహనం చేయడంపై గంట రవికుమార్ మండిపడ్డారు. కవిత కు బెయిల్ రావడానికి కాంగ్రెస్ సాయం చేసిందన్నారు. లిక్కర్ కేసులో నిక్కచ్చిగా వ్యవహరించిన బీజేపీ సర్కార్ సుధీర్ఘ కాలం జైల్లో కవితను పెట్టిందన్నారు.అయితే ఆమెకు బెయిల్ ఇప్పించింది కాంగ్రెస్ న్యాయవాదుల బృందమే అనేది బీఆర్ఎస్ నేతలు గుర్తు ఉంచుకోవాలన్నారు. కవిత బెయిల్ కోసం కష్టపడ్డందుకు.. కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింగ్వి ని తెలంగాణ కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఏకగ్రీవంగా పంపిన బీఆర్ఎస్ – కాంగ్రెస్ పార్టీలు. అందుకే కాంగ్రెస్ కి పోటీగా బీఆర్ఎస్ నామినేషన్ వేయలేదు. దేశం విశ్వ గురువుగా మార్చిన మోడీ పై విమర్శలు చేస్తే.. తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.ఈ సందర్భంగా వరంగల్ డిప్యూటి మేయర్ భర్త బి ఆర్ ఎస్ నాయకులు ఎం డి మసూద్ కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులు మండిబజార్ ప్రాంతంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ ఫ్లెక్సీని బహిర్గతంగా దహనం చేయడంపై ఎం డి మసూద్ తో పాటు కొంతమంది బి ఆర్ ఎస్ నాయకులపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని,వారిపై చట్టరీత్యా చర్చులు తీసుకోవాలని వరంగల్ ఏసీపి కి బిజెపి జిల్లా నాయకులు పిర్యాదు చేశారు.

## బిజినెస్

# ఎస్బీఐ బలోపేతమే లక్ష్యం..
# బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ బిడ్డ

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సారథ్య బాధ్యతలను తెలంగాణ బిడ్డ చల్లా శ్రీనివాసులు శెట్టి స్వీకరించారు. ఎస్బీఐ చైర్మన్‌గా మంగళవారం సాయంత్రం దినేశ్ ఖారా పదవీ విరమణ చేసిన నేపథ్యంలో బుధవారం ఆయన స్థానంలోకి శ్రీనివాసులు శెట్టి వచ్చారు. ఎస్బీఐని అత్యంత విలువైన ఆర్థిక సంస్థగా నిలుపుతామని, మరిన్ని లాభాలను సాధించేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా తన సందేశంలో శెట్టి పేర్కొన్నారు. బ్యాంక్ 50 కోట్లకుపైగా కస్టమర్లకు సేవలందిస్తుండటం గర్వకారణమన్నారు. గడిచిన దశాబ్ద కాలంలో మార్కెట్ విలువపరంగా ఎస్బీఐ 17 స్థానాలు ఎగబాకి 35వ స్థానానికి చేరినట్టు గుర్తుచేశారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఎస్బీఐ లాభం 22 శాతం వృద్ధితో రూ.61,077 కోట్లుగా నమోదైన విషయం తెలిసిందే. కాగా, ఎస్బీఐకి శెట్టి 27వ చైర్మన్. 1965 సెప్టెంబర్ 26న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మహబూబ్‌నగర్ జిల్లా (ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్





జిల్లా)లోగల పెద్దపోతులపాడు గ్రామంలో ఆయన జన్మించారు.

**36 ఏండ్లుగా..** ఎస్బీఐలో శ్రీనివాసులు శెట్టి దాదాపు 36 ఏండ్లుగా కొనసాగుతున్నారు. అగ్రికల్చర్‌లో బ్యాచ్‌లర్ ఆఫ్ సైన్స్‌ను అభ్యసించిన శెట్టి.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకర్స్ సర్టిఫైడ్ అసోసియేట్. ఇక 1988లో ఎస్బీఐ బరోడా శాఖలో ప్రొబెషనరీ ఆఫీసర్‌గా శెట్టి బ్యాంకింగ్ కెరియర్‌ను ప్రారంభించారు. వివిధ శాఖల్లో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. ఇలా ఎస్బీఐ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) స్థాయికి వచ్చారు. ఈ క్రమంలోనే ఎస్బీఐ ఎండీల్లో సీనియర్‌గా ఉండటంతో శ్రీనివాసులు శెట్టి చేతికే ఇప్పుడు బ్యాంక్ పగ్గాలు దక్కాయి. గతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పలు టాస్క్ ఫోర్స్‌లు/కమిటీలకూ ఈయన నేతృత్వం వహించారు. ఎస్బీఐ రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్ పోర్ట్‌ఫోలియోలనూ చూశారు.

**విశేష అనుభవం** గడిచిన మూడున్నర దశాబ్దాలకుపైగా కాలంలో ప్రతీ విభాగంలో తన నైపుణ్యం, ప్రతిభలతో శెట్టి మెప్పించారు. కార్పొరేట్ క్రెడిట్, రిటైల్, డిజిటల్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్, డెవలప్డ్ మార్కెట్ల బ్యాంకింగ్‌లలో విశేష అనుభవాన్ని గడించారు. స్ట్రెస్డ్ అసెట్స్ రిజల్యూషన్ గ్రూప్ డిప్యూటీ ఎండీగా, కార్పొరేట్ అకౌంట్స్ గ్రూప్‌లో జీఎం-సీజీఎంగా, ఇండోర్‌లోని కమర్షియల్ బ్రాంచ్‌లో డిప్యూటీ జీఎంగా, న్యూయార్క్ ఎస్బీఐ శాఖ ఉపాధ్యక్షుడు, అందులోని సిండికేషన్స్ అధిపతిగా విధులు నిర్వర్తించారు. దీంతో శెట్టి ఆధ్వర్యంలో ఎస్బీఐ మరింత పురోగమించగలదన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయిప్పుడు

## ముకేశ్ అంబానీ సంచలన ప్రకటన..
## రిలయన్స్ వాటాదారులకు బోనస్ షేర్లు...




ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ తన వాటాదారులకు బోనస్ షేర్లు ఇవ్వనున్నది. 1:1 నిష్పత్తిలో వాటాదారులకు బోనస్ షేర్లు ఇస్తామని గురువారం జరిగిన 47వ రిలయన్స్ వార్షిక వాటాదారుల సమావేశంలో వెల్లడించారు. అంతకుముందు వచ్చేనెల ఐదో తేదీన డైరెక్టర్ల బోర్డు సమావేశం జరుగుతుందని, అందులో 1:1 నిష్పత్తిలో వాటాదారులకు బోనస్ షేర్లు ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకుంటుందని స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో తెలిపింది. ఇంతకుముందు 2017లో తన వాటాదారులకు చివరిసారిగా బోనస్ షేర్లు జారీ చేసింది. ప్రస్తుతం ప్రపంచంలోని టాప్-50 కంపెనీల్లో ఒకటిగా రిలయన్స్ ఉందని ముకేశ్ అంబానీ ఏజీఎం భేటీలో వెల్లడించారు. సమీప భవిష్యత్‌లో టాప్-30 గ్లోబల్ కంపెనీల సరసన చేరడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇక రిలయన్స్ రిటైల్, టెలికం డివిజన్ల లిస్టింగ్ విషయమై సంస్థ యాజమాన్యం ఎటువంటి ప్రకటన చేయలేదు. వాటాదారులకు బోనస్ షేర్లు ఇచ్చే విషయమై అధినేత ముకేశ్ అంబానీ ప్రకటన చేసిన వెంటనే దేశీయ స్టాక్ మార్కెట్లలో రిలయన్స్ షేర్ దూసుకెళ్లింది. గురువారం ఇంట్రాడే ట్రేడింగ్ లో రిలయన్స్ షేర్ 2.63 శాతం వృద్ధి చెంది రూ.3,074.80 లకు చేరుకుంది. బీఎస్ఈ లో ట్రేడింగ్ ముగిసే సమయానికి 1.64 శాతం లబ్ధితో రిలయన్స్ సేర్ రూ.3,044.75 వద్ద ముగిసింది. మరోవైపు బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 0.43 శాతం పుంజుకుని 82,134 పాయింట్ల వద్ద స్థిర పడింది.

# ఐక్యూ జడ్9ఎస్ 5జీ సేల్స్ ప్రారంభం.. ఇవీ ఆఫర్లు..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐక్యూ తన ఐక్యూ జడ్9ఎస్ 5జీ ఫోన్ సేల్స్ గురువారం ప్రారంభించింది. కంపెనీ ఇండియా ఈ-స్టోర్, అమెజాన్ ద్వారా విక్రయాలు మొదలయ్యాయి. గత వారం ఐక్యూ జడ్9ఎస్ ప్రో 5జీ ఫోన్‌తోపాటు ఐక్యూ జడ్9 సిరీస్ ఫోన్లను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఐక్యూ జడ్9ఎస్ 5జీ ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, 44వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. ఐక్యూ జడ్9ఎస్ 5జీ వేరియంట్ రూ.23,999లకు లభిస్తాయి. ఓనిక్స్ గ్రీన్ టైటానియం మ్యాటె కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటాయి. ఐసీఐసీఐ




బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంకు కార్డులపై, ఈఎంఐ ట్రాన్సాక్షన్‌పై రూ.2000 ఇన్ స్టంట్ క్యాష్ డిస్కౌంట్ లభిస్తుంది. ఆరు నెలల వరకూ నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. దీంతో ఐక్యూ జడ్9ఎస్ 5జీ ఫోన్ రూ.17,999లకే సొంతం చేసుకోవచ్చు. ఐక్యూ జడ్9ఎస్ 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 ఔటాఫ్ బాక్స్ వర్షన్ పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 387 పీపీఐ పిక్సెల్ డెన్సిటీతో 6.77 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2392 పిక్సెల్స్) అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 సెన్సర్ మెయిన్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16 మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. డస్ట్ అండ్ స్ప్లాష్ రెసిస్టెన్స్ కోసం ఐపీ64 రేటింగ్ కలిగి ఉంటుంది.

# షకీబ్ అల్ హసన్‌పై మర్డర్ కేసు..
## బంగ్లా క్రికెట్ బోర్డు ఏమన్నదంటే

## స్పోర్ట్స్

బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ పై హత్య కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఆయన్ను జట్టు నుంచి తొలగించాలని కూడా బంగ్లా బోర్డుకు లీగల్ నోటీసులు వెళ్లాయి. ప్రస్తుతం పాకిస్థాన్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఆడుతున్న షకీబ్.. ఆ సిరీస్‌లో కొనసాగనున్నట్లు బీసీబీ అధ్యక్షుడు ఫారూకే అహ్మద్ తెలిపారు. పాక్‌తో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. షకీబ్ ఆటను కొనసాగిస్తాడని, వెనక్కి తీసుకురావాలన్న లీగల్ నోటీసులకు రిప్లై ఇచ్చామని, షకీబ్ తన ఆటను కొనసాగిస్తూనే ఉంటాడని బీసీబీ అధ్యక్షుడు ఫారూకే తెలిపారు షకీబ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, దర్యాప్తు తొలి దశలో ఉన్నదని, అతన్ని దోషిగా తేల్చే వరకు .. క్రికెట్ ఆడుతుంటాడని ఫారూకే చెప్పారు.



పాకిస్థాన్‌తో సిరీస్ ముగిసిన తర్వాత భారత్‌తో జరిగే సిరీస్‌కు బంగ్లా జట్టు వెళ్లనున్నది. భారత్‌తో జరిగే సిరీస్‌లోనూ షకీబ్ ఆడాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. షకీబ్ కాంట్రాక్టు ఆటగాడని, ఒకవేళ కావాలంటే అతని న్యాయ సాయం చేస్తామని ఫారూక్ వెల్లడించారు. సెప్టెంబర్ 3 నుంచి పాక్‌తో రెండో టెస్టు ప్రారంభం అవుతుంది. ఆ మ్యాచ్ తర్వాత అతను నేరుగా సర్రీ తరపున ఆడేందుకు ఇంగ్లాండ్ వెళ్లనున్నారు. కౌంటీల్లో ఆడేందుకు బంగ్లాదేశ్ బోర్డు నుంచి ఎన్ఓసీ కూడా పొందాడు. భారత్‌తో సెప్టెంబర్ 19 నుంచి ప్రారంభంకానున్నటెస్టు సిరీస్‌లో షకీ ఆడనున్నాడు.

# ఈసారి టీమిండియా విజయపతాక అతడే’

### -ఆస్ట్రేలియా మాజీ కోచ్

భారత్, ఆస్ట్రేలియాల మధ్య ఈసారి బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ 2024-25) హెూరాహెూరీగా సాగడం ఖాయమనిపిస్తోంది. గడిచిన మూడు పర్యాయాలు టీమిండియా చేతిలో కంగుతిన్న ఆసీస్ ట్రోఫీపై కన్నేసింది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ కోచ్ జాన్ బుకానన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈసారి భారత జట్టు విజయావకాశాలు యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మీదే అధారపడి ఉన్నాయని బుకానన్ అన్నాడు.టెస్టు క్రికెట్‌లో యశస్వీ గురించి పెద్ద చర్చే జరుగుతోంది. అతడొక ఉత్సాహవంతమైన యువ క్రికెటర్. ఎవరికైనా అతడి ఆట చూడాలనిపిస్తుంది. అయితే.. ఈ యంగ్‌స్టర్ ఇప్పటివరకూ ఆస్ట్రేలియాలో ఆడలేదు. అంతేకాదు బౌన్స్ ఎక్కువయ్యే పెర్త్ పిచ్ మీద కూడా అతడు బ్యాటింగ్ చేయలేదు. సో.. మా దేశంలోని పరిస్థితులకు, పిచ్‌లకు తగ్గట్టు అతడు తన ఆటను



ఎలా మార్చుకుంటాడు? అనేది బోర్డర్ - గవాస్కర్ సిరీస్‌లో భారత జట్టు భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది’ అని బుకానన్ వెల్లడించాడు. టెస్టు క్రికెట్‌లో టీ20 తరహాలో రెచ్చిపోయే యశస్వీ ఇంగ్లండ్ మీద ఏ విధంగా దంచాడో తెలిసింది. ఒక డబుల్ సెంచరీతో కలిపి ఏకంగా 712 రన్స్ బాదేశాడు. స్వల్ప కెరీర్‌లోనే ఈ చిచ్చరపడిగు 9 టెస్టుల్లోనే మూడు సెంచరీలు, నాలుగు అర్ధ శతకాలతో 1,028 పరుగులు సాధించి దిగ్గజాల రికార్డులు బ్రేక్ చేశాడు.

**అప్పుడు గిల్.. ఇప్పుడు యశస్వీ**

ఇక 2020-21లో రోహిత్ శర్మ జోడీగా శుభ్‌మన్ గిల్ ఆడాడు. ఇప్పుడు గిల్ స్థానంల్ యశస్వీ ఇన్నింగ్స్ ఆరంభఢించనున్నాడు. దాంతో, నయావాల్ ఛతేశ్వర్ పూజారా బదులు శుభ్‌మన్ గిల్ మూడో స్థానంలో ఆడే అవకాశముంది. వీళ్లిద్దరి తర్వాత ఆస్ట్రేలియాను మరోసారి భయపెట్టేందుకు రిషభ్ పంత్ ఎలాగూ ఉన్నాడు. ఈసారి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ నవంబర్ 22న మొదలవ్వనుంది. ఐదు టెస్టుల సిరీస్‌గా సాగుతున్న ఈ ట్రోఫీ జనవరి 7 వరకూ జరగనుంది. టీమిండియా చేతిలో మూడుసార్లు ఓడిన ఆసీస్ ఈసారి బీజీటీ ట్రోఫీని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఇక, ఈ సిరీస్ కోసం కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సుదీర్ఘ బ్రేక్ తీసుకుంటున్నాడు. రెండోసారి తండ్రి కాబోతున్న ఈ స్పీడ్‌స్టర్ దాదాపు 8 వారాలు అంటే రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకోనున్నాడు.

## రోహిత్ శర్మకు 50 కోట్ల ఆఫర్..
## లక్నో ఓనర్ ఏమన్నారంటే?




ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లను భారీ వేలానికి కొనుగోలు చేసే విషయం తెలిసిందే. ఒకవేళ పెద్ద ప్లేయర్ అయితే, అతనికి వేలంలో ఎక్కువకు ఖరీదు చేస్తారు. ఇక ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కు.. టీ20 ఫార్మాట్‌లో చాలా క్రేజీ ఉన్నది. అతన్ని సొంతం చేసుకునేందుకు లక్నో సూపర్ గెయింట్స్ జట్టు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. సుమారు 50 కోట్లు ఇచ్చి అయినా.. రోహిత్‌ను ఎగురేసుకుపోవాలని లక్నో ప్రయత్నిస్తున్నట్లు వదంతులు వ్యాపిస్తున్నాయి. దీనిపై ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయింకా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈసారి ముంబై ఇండియన్స్ జట్టు ఎంత మంది ప్లేయర్లను రిటేన్ చేస్తుందో తెలియదు. కానీ రోహిత్ శర్మకు 50 కోట్ల ప్యాకేజీ ఇచ్చేందుకు లక్నో జట్టు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఓ ఇంటర్వ్యూలో ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయింకా మాట్లాడుతూ.. అసలు రోహిత్ శర్మ వేలానికి వెళ్లడం ఎప్పుడైనా చూశారా అని అడిగారు. ఎటువంటి కారణం లేకుండానే వదంతులు వ్యాపిస్తుంటాయన్నారు. ముంబై ఇండియన్స్ అతన్ని రిలీజ్ చేస్తుందో లేదో తెలియదు. అతను వేలానికి వస్తాడో లేదో తెలియదు. ఒకవేళ రోహిత్ వచ్చినా.. 50 శాతం సాలరీ నిబంధనతో అతన్ని కొనుగోలు చేసినా, మిగితా ఆటగాళ్లను ఎలా మేనేజ్ చేస్తామని గోయింకా ప్రశ్నించారు. బెస్ట్ కెప్టెన్ జట్టులో ఉండాలని ఎవరైనా ఆశిస్తారని, నీ దగ్గర ఏం ఉన్నది, నీకు ఏది అందుబాటులో ఉందన్న విషయాలను గ్రహించాలన్నారు. నాకు అన్ని కావాలన్న ఆలోచన ఉన్నట్లే, మిగితా ఫ్రాంచైజీలకు ఉంటుందని, కానీ నీకు అందరూ చిక్కరని సంజీవ్ గోయింక తెలిపారు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492